

1,35,248 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

జిల్లాలో బుధవారం నాటికి 27,772 మంది రైతుల నుంచి 1,35,248.240 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఒక్క రోజులో 2,033 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో జరిగిన లావాదేవీలకు సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలకు రూ.33.33 కోట్లు జమ చేసినట్లు ఆయన తెలిపారు. వాటి వివరాలు ఆయా ఆర్‌బికెల వద్ద నోటీస్ బోర్డుల్లో ప్రదర్శిస్తారని తెలిపారు. రైతులు తమ సందేహాల నివృత్తి కోసం జిల్లా కార్యాలయం 8309487151 లేదా 08832940788 వద్ద కంట్రోల్ రూమ్‌ను ఉదయం 8.00 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు సంప్రదించవచ్చని జెసి తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

ప్రజాశక్తి-చాగల్లు

రాష్ట్రంలో సంక్షేమానికి పెద్ద పీట వేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు హోమ్ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత పేర్కొన్నారు. మండలంలోని ఊనగట్ల గ్రామంలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి వనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనాలు పెడుతున్నామని అన్నారు. కరోనా వంటి విపత్కర సమయంలో కూడా సంక్షేమ పథకాలు ఆపకుండా అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌కు దక్కుతుందన్నారు. స్థానిక నాయకులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల వల్ల కలిగిన లబ్ధిని వివరించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడకక్కడే సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించి కష్ట కాలంలో వారిని ఆదుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ, జగనన్న ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించినట్లు మంత్రి చెప్పారు. గ్రామ, వార్డు వాలంటీర్లు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలవాలని, అర్హులకు అన్ని సంక్షేమ పథకాలు అందజేయాలని వనిత పేర్కొన్నారు. మంత్రి ఇంటింటికీ వెళ్లి మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. స్థానిక సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ, సర్పంచ్ మట్టా వెంకట్రావు, ఎంపిపి మట్టా వీరాస్వామి, సొసైటీ అధ్యక్షులు ఆత్కూరి దొరయ్య, సుంకర రాయుడు, గూడపాటి శ్రీమన్నారాయణ, ఎఎంసి చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, ఉప్పులూరు సూరిబాబు, కోయమణి కొమ్మారెడ్డి, పరకరం, కంకటాల శ్రీను, తహశీల్దారు శ్రీనివాసరావు, ఎంపిడిఒ బొలిశెట్టి రాంప్రసాద్ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


గ్రామస్తులతో మాట్లాడుతున్న మంత్రి

బోధన పద్ధతులపై ప్రణాళిక అవసరం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించే పద్ధతులపై సరైన ప్రణాళిక సిద్ధం చేసుకుని అమలు చేస్తూ మంచి ఫలితాలు తీసుకు వచ్చి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత సూచించారు. బుధవారం స్థానిక వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో జిల్లా స్థాయి ప్రధానోపాధ్యాయుల సమీక్షా సమావేశంలో నాడు-నేడు, ఎస్ఎస్‌సి పరీక్షల యాక్షన్ ప్లాన్, మిడ్డే మీల్స్, ఆన్ లైన్ అటెండెన్స్ అమలు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. విద్య ద్వారానే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని నమ్మిన ముఖ్యమంత్రి విద్యా విధానంలో ఎన్నో సంస్కరణలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఈసారి పాఠశాలల తనిఖీకి వచ్చినప్పుడు నాడు-నేడు పనులతో పాటు ఆ స్కూల్ పరిధిలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, వారికి అందజేస్తున్న భోధన, బోధనేతర అంశాలపై వివరాలు తెలుసుకుంటామని మాధవీలత పేర్కొన్నారు. ముఖ్యంగా బోధనకు సంబంధించి 10వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమావేశం అవుతామని చెప్పారు. విద్యార్థుల వారీగా వారికి ఏ విధంగా భోధన చేస్తున్నారు, విద్యార్థిలోని ప్రతిభ, పరిజ్ఞానంపై ఉపాధ్యాయులకు అవగాహన ఉండాలన్నారు. అప్పుడే వారికి ఏ విధంగా బోధిస్తే ఉత్తమ ఫలితాలు, మెరుగైన ఉత్తీర్ణత సాధించగలం అనే విషయంపై అవగాహన ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు 10వ తరగతి చాలా కీలకం కానుందని, ఇప్పటికే మీరు రూపొందించిన ప్రణాళిక సమర్థవంతంగా అమలు చేయడం ముఖ్యం అన్నారు. ప్రభుత్వ స్కూల్స్‌లో మరింత సమర్థవంతమైన భోధన విధానం అమలు మన చేతుల్లోనే ఉందన్నారు. ఇందుకు సంబంధించి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వ్యక్తిగత బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. పాఠశాలల నిర్వహణలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకం అన్నారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు అంటే.. కేవలం భవనాలు, మౌలిక సదుపాయాలు మాత్రమే కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ కోసం విద్యార్థుల తల్లిదండ్రులు పోటీ పడే విధంగా నాణ్యమైన విద్యను అందించాలన్నారు. చేయాల్సిన పనికి ముందస్తు ప్రణాళిక ఎంత ముఖ్యమో.. ప్రణాళిక అమలు కూడా అంతే ముఖ్యం అన్నారు. ప్రధానోపాధ్యాయులు ఈ విషయానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి రోజూ విద్యార్థులచే పాఠ్య పుస్తకంలో కనీసం ఒక పేరా విధిగా చదివించాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ముఖ్యమంత్రి మధ్యాహ్న భోజనం అమలులో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చక్కటి మెనూతో జగనన్న గోరుముద్ద అందిస్తున్నారన్నారు. విద్యార్థులకు అందించే కోడిగుడ్డు సరైన ప్రమాణాలలో ఉండే విధంగా చూడాలన్నారు. మధ్యాహ్నం భోజనం తినే విద్యార్థుల శాతం పెరగాలన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇంజనీరు సమన్వయంతో కూడిన వ్యక్తిగత భాధ్యత తీసుకోవాలన్నారు. డిఇఒ ఎస్.అబ్రహం మాట్లాడుతూ జిల్లాలో నాడు-నేడు కింద స్కూల్స్‌లో చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టర్ వాటి నిర్వహణను ఏడేళ్లపాటు నిర్వహించాలని చెప్పారు. సంబంధించిన కాంట్రాక్టర్ జవాబుదారీతనంతో పనులు చేయాల్సి ఉంటుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ధాన్యం కొనుగోళ్లపై జెసి భరత్ సమీక్ష

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

జిల్లాలో ఏ ఒక్క రైతూ ఇబ్బంది పడకుండా పారదర్శకంగా రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ అధికారులను ఆదేశించారు. బుధవారం రాత్రి ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియపై తహసీల్దార్లు, పౌరసఫరాలు, వ్యవసాయ శాఖ అధికారులతో ఆర్‌బికెలు వారి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ సమీక్షిస్తూ జిల్లాలో రైతుకు అవసరమైన గన్నీ బాగ్స్ ఒక రోజు ముందుగానే సిద్ధం చేసుకుని రైతుకు అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలులో రైతు నుంచి ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా ఆర్‌బికెల ద్వారా సేకరించి మిల్లులకు పంపుతున్న ధాన్యం వివరాలు ఆన్‌లైన్ ద్వారా వెబ్ సైట్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చెయ్యాలన్నారు. మండల ప్రత్యేకాధికారులు ధాన్యం రవాణా, గన్నీబాగ్స్ సరఫరా విషయంలో వ్యక్తి బాధ్యతతో రైతుకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గోకవరం, కోరుకొండ, సీతానగరం మండలాల్లో ప్రత్యేక దృష్టి సారించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. రైస్ మిల్లు రైతుకు గన్నీ బాగ్స్ సరఫరా చేసేలా, ప్రత్యేకాధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

ఢిల్లీ ఫలితాలు బిజెపికి గుణపాఠం

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలతో ప్రజలు బిజెపికి తగిన రీతిలో బుద్ధి చెప్పారని ఉమ్మడి ఆమ్ ఆద్మీ పార్టీ పశ్చిమ గోదావరి జిల్లా ఇన్‌ఛార్జి మన్నవ రఘురాం అన్నారు. 15 ఏళ్లుగా ఢిల్లీ కార్పొరేషన్‌లో బిజెపి పాలన పట్ల విసిగిపోయిన ప్రజలు ఆ పార్టీకి ఓట్ల రూపంలో తగిన రీతిలో బదులు తెలిపారని ఆయన అన్నారు. కేవలం ఈ ఎన్నికలకు 20 మంది కేంద్ర మంత్రులు, 8 మంది ముఖ్యమంత్రులు ప్రచారం చేసినా ఫలితం లేకపోయిందన్నారు. దీనికి ప్రధాన కారణం ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు, నాయకులపై తప్పుడు నేరాలు మోపడమే కాక అనేక చిత్రహింసలకు గురి చేయడం ప్రజలు గమనించి ఆమ్ ఆద్మీ పార్టీకి విజయం చేకూర్చారని మన్నవ రఘురాం అన్నారు.

టిడిపి ఆధ్వర్యాన 'ఇదేం ఖర్మ - రాష్ట్రానికి'

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జగన్ పాలనలో మూడున్నారేళ్లుగా 'మనకు... మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ' అంటూ రాష్ట్ర ప్రజలు గగ్గోలు పెడుతున్నారని తెలుగుదేశం పార్టీ నేతలు పేర్కొన్నారు. నగరంలోని 1వ డివిజన్ బత్తిన నగర్‌లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమానికి సిటీ ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి భవాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ భవాని, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), యర్రా వేణు గోపాలరాయుడు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాస్ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ప్రభుత్వంపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజా వ్యతిరేకత రోజురోజుకూ పెరిగిపోతోందని, రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమని అన్నారు. ఈ మూడున్నరేళ్లలో తీసుకున్న ప్రతి నిర్ణయాలపై రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజానీకం తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. మూడున్నరేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి పాలనతో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో కుడుపూడి సత్తిబాబు, బుడ్డిగ గోపాలకృష్ణ, మజ్జి రాంబాబు, మాలే విజయలక్ష్మి, బుడ్డిగ రాధాకృష్ణ, దాస్యం ప్రసాద్, కార్యదర్శి బంగారు నాగేశ్వరరావు, బుడ్డిగ రవి, అట్టాడ రవి, చింతపల్లి నాని, కడలి రామకృష్ణ పాల్గొన్నారు.

మినిస్టీరియల్ ఎంప్లాయీస్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - రాజమండ్రి సిటీ

నగరపాలక సంస్థ కార్యాలయంలో మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. రెవెన్యూ ఆఫీసర్ సిహెచ్.శ్రీనివాసరావు అధ్యక్షతన గౌరవాధ్యక్షులు కెబిఆర్.రవి కుమార్ సమక్షంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షునిగా ఎండి.మాలిక్, కార్యదర్శిగా జి.ప్రదీప్ కుమార్, వైస్ ప్రెసిడెంట్‌గా పివి.కామేశ్వరి, జాయింట్ సెక్రెటరీగా ఆర్ఎన్.మణికంఠ కుమార్, ట్రెజరర్‌గా వి.కృష్ణారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా డిఎల్.గోపాలస్వామి, ఎ.జయశ్రీ, కెఎల్ఎస్.చాముండేశ్వరి, పి.రవికుమార్, కె.షరీన్, జి.సాయికుమార్, ఎ.శ్రీనివాస్, పి.సత్యనారాయణ, యు.రత్నరాజు, ఎ.ఛాయాదేవి ఎన్నికయ్యారు.


ఎన్నికైన కార్యవర్గం

రాజ్యాంగ పరిరక్షణకు ఐక్యమవ్వాలి

ప్రజాశక్తి-నిడదవోలు

రాజ్యాంగ పరిరక్షణకు విప్లవశక్తులు అంతా ఐక్యమవ్వాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జువ్వల రాంబాబు పిలుపు ఇచ్చారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఘనంగా నివాళులర్పించరాఉ. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి మనువాద పాలనకు తెర లేపారని, రాజ్యాంగ పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా సామాజిక రంగంలో విప్లవ శక్తులు ఏకం కావాలని, ఐక్య వేదిక ఆధారంగా పోరాటాలు నిర్వహించాలన్నాని పిలుపు ఇచ్చారు. మన రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను ప్రతిఘటించాలని, వైసిపి ప్రభుత్వం రద్దు చేసిన ఎస్‌సి సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలని రాంబాబు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో క్రాంతి బాబు, రఘురామ్ వసంత్ కుమార్ ఫ్రాన్సిస్ కుటుంబ రావు, తిరుపాల్ శరత్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కెవిపిఎస్ నాయకులు


సర్వే వివరాలను పరిశీలిస్తున్న జెసి

త్వరితగతిన భూ సర్వే పనులు

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

జిల్లాలో జగనన్న భూ రక్ష, భూ హక్కు సర్వే పనులను త్వరితగతిన పూర్తి చెయ్యాలని జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ ఆదేశించారు. బుధవారం ఉండ్రాజవరం మండలం సత్యవాడ గ్రామంలో పిఎల్ఆర్ సర్వే ప్రక్రియను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జెసి తేజ్ భరత్ మాట్లాడుతూ, జిల్లాలో 272 రెవెన్యూ గ్రామ పంచాయతీలకు గాను ఇప్పటి వరకు 44 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేసినట్టు చెప్పారు. మిగిలిన 228 గ్రామాల్లో తదుపరి దశలో సర్వే ప్రక్రియను ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. సత్యవాడ గ్రామంలో క్షేత్ర స్థాయిలో జరుగుతున్న సర్వే పనుల పురోగతిని పరిశీలించినట్టు చెప్పారు. గతంలో సర్వే పూర్తి చేసిన గ్రామాల్లో ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని ఎలా అధిగమించగలిగామనే వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం సజావుగా సర్వే ప్రక్రియ దిశగా అడుగులు వేస్తున్నట్టు తెలిపారు. జెసి వెంట ఆర్‌డిఒ ఎస్.మల్లి బాబు, సర్వే అధికారి పి.లక్ష్మణరావు, తహశీల్దార్ జి.కనకరాజు పాల్గొన్నారు.

2వ రోజు ప్రణాళికా శిక్షణ

ప్రజాశక్తి-కడియం

మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న గ్రామపంచాయితీల అభివృద్ధి, ప్రణాళికా శిక్షణా కార్యక్రమాన్ని రెండో రోజు బుధవారం ఎంపిడిఒ కె.రత్నకుమారి ప్రారంభించారు. గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, సిబ్బందికి ఇస్తున్న శిక్షణా కార్యక్రమంలో విధిగా పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ కోరారు. అనంతరం జేగురుపాడు సర్పంచ్ వై.స్టాలిన్ మాట్లాడారు.

క్షయ నిర్మూలనకు అందరూ సహకరించాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

క్షయ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఉండ్రాజవరం ఎస్ఐ కె.రామారావు కోరారు. ఉండ్రాజవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం నిర్వహించిన ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్షయ నిర్మూలన లక్ష్యసాధనలో భాగంగా రోగులకు పౌష్టికాహారం అందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. క్షయ రోగులు క్రమం తప్పక మందులు వాడేలా వైద్య సిబ్బంది వారిలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. సూపర్‌వైజర్ వి.ఆశాజ్యోతి మాట్లాడుతూ క్షయ బారిన పడిన వారికి తగిన పౌష్టికాహారం, మందులు ఇవ్వడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. కనీసం ఒకరినైనా దత్తత తీసుకుని వారికి పౌష్టికాహారం అందించాలన్నారు. రోగులకు సేవ చేయాలనుకునే వ్యక్తులు, సంస్థలు ముందుగా పేర్లు నమోదు చేసుకుని చేయూత ఇవ్వాలని చెప్పారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామారావు, వైద్యాధికారి ఆర్.ప్రసాద్ ఇద్దరు చొప్పున క్షయరోగులను దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించారు. జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్.వసుంధర ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఆర్.ప్రసాద్, సిహెచ్ఒ సుబ్రహ్మణ్యం, ఎంఎల్‌హెచ్‌పిలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


పౌష్టికాహారం అందిస్తున్న ఎస్ఐ, వైద్యాధికారి

'జగనన్న పాలవెల్లువ' గ్రూపుల ఏర్పాటు

ప్రజాశక్తి-తాళ్లపూడి

జగనన్న పాలవెల్లువ కార్యక్రమం తాళ్లపూడి మండలంలో విజయవంతంగా సాగేందుకు మహిళలను గ్రూపులుగా ఏర్పాటు చేయాలని పశుసంవర్ధక శాఖ జెడి గోవింద్ సూచించారు. బుధవారం మండలానికి వచ్చిన జెడి ఐకెపి సచివాలయ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు సూచనలు చేశారు. దేశంలో నాణ్యమైన పాలను సరఫరా చేసే అమూల్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం టైఅప్ చేసుకుని పాల వెలువ కార్యక్రమాన్ని చేపట్టిందనానరు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక పరిపుష్టి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అంటూ సేకరించిన పాలను తిరిగి ఐసిడిఎస్ ద్వారా అంగన్‌వాడీ చిన్నారులకు సరఫరా చేయనుందని తెలిపారు. పశు సంవర్ధక శాఖ ఐసిడిఎస్ సహకార సంఘాల సమన్వయంతో ఈ పాలవెల్లువ పథకంలో తాళ్లపూడి మండలంలో 11 గోపాలపురం మండలంలో 13 సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా పాల సేకరణ చేస్తామని తెలిపారు. ఇప్పటికే చాగల్లు, దేవరపల్లి, నల్లజర్ల మండలాలలో రోజుకు నాలుగు వేల లీటర్ల పాలు సేకరిస్తున్నామని జెడి తెలిపారు.


కార్యక్రమంలో పాల్గొన్న జెడి

పంచాయతీల అభివృద్ధిపై శిక్షణ

ప్రజాశక్తి - సీతానగరం

గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికకు సంబంధించి ఎంపిడిఒ రమేష్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. శిక్షణలో సీతానగరం ఎంపిడిఒ రమేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో ప్రజలు, ఫంక్షనల్ అసిస్టెంట్లు, ప్రజా ప్రతినిధులు, సిబిఒల భాగస్వామ్యంతో తయారు చేసే ఈ ప్రణాళికలు గ్రామీణ ప్రజానీకం అభివృద్ధికి ప్రత్యక్షంగాను, పరోక్షంగానూ ప్రభావాన్ని చూపుతాయని అన్నారు. 2022 అక్టోబరు 2 నుండి 2023 జనవరి 31 వరకు జరిగే ప్రజా ప్రణాళిక ఉద్యమం (పిపిసి) - 2022 ద్వారా తయారు చేశారు. జిపిడిపి - 2023-24 కు అందరి భాగస్వామ్యం, చొరవ ఎంతో అవసరం. గ్రామీణ ప్రజల ముఖ్య అవసరాలైన రక్షిత మంచినీరు, పారిశుధ్యం, అంతర్గత రహదారులు, వీధి దీపాలు, ప్రాథమిక విద్య, ప్రాథమిక ఆరోగ్యం, పౌష్టికాహారం, వ్యవసాయం, పశు పోషణ, నీటి వనరుల సంరక్షణ, సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ వహించడానికి శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు గ్రామ స్వరాజ్ పోర్టల్‌లో సమ్మిళతం న్యాణమైన పనులు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

భూముల సర్వేకు సహకరించాలి

ప్రజాశక్త-కొవ్వూరు

కొవ్వూరు డివిజన్ పరిదిలో భూముల రీ సర్వే ప్రక్రియ మొదలయ్యిందని కొవ్వూరు ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ రికార్డులు తాజా పరచుకుని ఆధునిక భూరికార్డ్‌లో వాటి వివరాలు పొందేందుకు సచివాలయంలోని విఆర్ఒను సూచించిన డాక్యుమెంట్లతో కలవాలని ఆర్‌డిఒ పేర్కొన్నారు. సంబంధిత భూమి దస్తవేజులు, వీలునామా, పంపిణీ డీడ్, గిఫ్ట్ డీడ్, డి ఫారం పట్టా ఆధార్, బ్యాంక్ అకౌంట్ ఫొటో స్టాట్ వంటివి అందజేయాలన్నారు.



మిగతా రుణాలను చెల్లించకుండా విదేశాలకు పారిపోయారు..!!




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ

అభివృద్ధి ప్రణాళికలపై అవగాహన

ప్రజాశక్తి-తాళ్లపూడి

2023-24 ఆర్థిక సంవత్సరంలో గ్రామాల్లో చేపట్టవలసిన వివిధ అభివృద్ధి పనుల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఎంపిడిఒ ఎం.రాజశేఖర్ వివిధ శాఖల అధికారులకు సూచించారు. పంచాయతీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులకు కార్యదర్శులకు బుధవారం మండల కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ తొమ్మిది కీలక శాఖల ఆధ్వర్యంలో జరిగే అభివృద్ధి పనుల ప్రణాళికలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ సూర్యహన్, పంచాయతీరాజ్ ఎఇ విశ్వనాథ్ శర్మ ట్రాన్స్ కో ఎఇ సిహెచ్.వెంకట్రావు పశుసంవర్ధక శాఖ జెడి గోవింద్ తదితరులు పాల్గొనే రాబోయే ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వపరంగా విడుదలయ్యే నిధులను సమకూర్చుకుంటూ గ్రామాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే అంశాలపై వివరించారు.


విరాళం అందిస్తున్న దాతలు

అన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

గౌతమీ ఘాట్ వద్ద అయ్యప్ప స్వామి ఆలయానికి ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ సూరంపూడి శ్రీహరి భారీ విరాళం అందజేశారు. తమ కుటుంబ సభ్యుల తరపున ఆలయంలో నిత్యాన్నదానం నిమిత్తం రూ.1,01,116ను తమ కుమార్తె సూరంపూడి రమాదేవి జ్ఞాపకార్థం సూరంపూడి శ్రీహరి, ఆయన సతీమణి సూరంపూడి పార్వతి, ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ చల్లా శంకర్రావు ద్వారా విరాళాన్ని ఆలయానికి అందచేశారు. తొలుత సూరంపూడి శ్రీహరి మనువడు శశాంక్‌శ్రీ అభిరామ్‌కు తులాభారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూరంపూడి జయకృష్ణ, లావణ్య, గుత్తుల కాశీ పరమేష్, రూప, గోడాల పుష్పలత, చిట్టిబాబు, కేతా భాగ్యలక్ష్మి, భాస్కరరావు, గుబ్బల శ్రీనివాస్, సూరంపూడి రామారావు, పిల్లి భాస్కరరావు, సూరంపూడి బాపిరాజు, సూరంపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధరకు కృషి

ప్రజాశక్తి-గోపాలపురం

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తోందని ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు నూతన విధానం గురించి రైతుల అవగాహన సదస్సు ఆయా గ్రామ పంచాయతీ సర్పంచుల ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారి బి.రాజారావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ శ్రీదేవి మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ ఆదేశం మేరకు రైతు భరోసా కేంద్రంలో రైతులకు నూతన విధానంలో ధాన్యం కొనుగోలులో ఉన్న ప్రయోజనాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రైతులు దళారీ వ్యవస్థతో మోసపోకుండా సరైన గిట్టుబాటు ధర సాధించుకునే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని అన్నారు.


సభకు తరలి వెళుతున్న నాయకులు

బిసి సభకు తరలిన నేతలు

ప్రజాశక్తి-గోకవరం

విజయవాడలో జరగనున్న జయహో బిసి మహాసభకు గోకవరం మండలంలోని 14 గ్రామ పంచాయతీల పరిధిలోని బిసి ప్రజాప్రతినిధులు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఎంపిపి సుంకర శ్రీవల్లీవీరబాబు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. తొలుత గోకవరంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం విజయవాడ బిసి మహాసభకు బస్సుల్లో అధికసంఖ్యలో తరలి వెళ్లారు.

జర్మన్ సాంకేతిక రహదారి పరిశీలన

ప్రజాశక్తి-గోపాలపురం

రాష్ట్రంలోని మొదటిసారి జర్మన్ టెక్నాలజీతో నిర్మించిన రీసైకిలింగ్ (ఎఫ్‌డిఆర్) రోడ్డును సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఖరగ్‌పూర్) శాస్త్రవేత్తలు జి.భరత్, అంబికా బెల్ బుధవారం పరిశీలించారు. తాళ్లపూడి మండలం గజ్జరం నుండి గోపాలపురం మండలం హుకుంపేట వరకు 7.6 కిలోమీటర్ల మేర సుమారు రూ.12 కోట్లతో నిర్మిస్తున్న రోడ్డును వారు పరిశీలించారు. పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్టు ఆర్‌టిసి కార్పొరేషన్ చైర్మన్ సుబ్బరాజు, ఆర్ అండ్ బి ఎస్ఇ భాస్కర్ తెలిపారు. వారి వెంట సగ్గొండ సర్పంచ్ యండపల్లి శేఖర్ బాబు, అధికారులు పాల్గొన్నారు.

సత్తిబాబుకు ఆర్థిక సాయం

దేవరపల్లి : అనారోగ్యంతో బాధపడుతున్న బొబ్బిలి సత్తిబాబు అనే వ్యక్తికి జన సేన పార్టీ దేవరపల్లి తరపున రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. 75 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి గ్రామ జన సేన పార్టీ అధ్యక్షులు కంబాల సత్తిబాబు, నియోజకవర్గ నాయకులు సువర్ణరాజు, సిర్రా రాము, బాలు, జెకె.తాతబ్బాయ్, కొడమంచిలి శ్రీను జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా ముగిసిన అంశం కాదు

ప్రజాశక్తి - కాకినాడ

ప్రత్యేక హెూదా ముగిసిన అంశం కాదు రగులుతున్న అంశం ఆమ్ ఆద్మీ జిల్లా కన్వీనర్ నరాల శివ అన్నారు. బుధవారం కాకినాడ ధర్నా చౌక్ వద్ద ఆమ్‌ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక హెూదా సాధన కోసం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌గా విభజించి ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్న హైదరాబాద్ నగరం తెలంగాణకు విడదీసి, అప్పటి భారత ప్రధాని మన్మోహన్ సింగ్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా 5 యేళ్లు కాకుండా పదేళ్ల పాటు అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అనంతరం బీజేపీ కూడా అదే హామీతో గద్దెనెక్కి ప్రజలు నిలదీయడంతో ప్రత్యేక హెూదా ముగిసిన అంశంగా పేర్కొంటూ కాలయాపన చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేక హెూదా విభజన చట్టాన్ని పారదర్శకంగా అమలు చేయాలని ఆనాటి నుండి ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఆయన ఆదేశాల మేరకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రత్యేక హెూదా సాధించే వరకు పోరాటం సాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వరవ రాజు సాంచి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫణిరాజు, గోదావరి జిల్లాల కో కన్వీనర్ ఎన్వి.ఎస్. రామారావు, కాకినాడ సిటీ అధ్యక్షులు వంగపండు కష్ణ, సీపీఐ జాతీయ కౌన్సిల్ తాటిపాక మధు, ఉత్తరాంధ్ర జోన్ కో ఆర్డినేటర్ మేడిశెట్టి రామ్మోహన్, రాజమహేంద్రవరం నగర ఆప్ కన్వీనర్ అత్తిలి రాజు పాల్గొన్నారు.

ఘనంగా ఘంటసాల శత జయంతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఎన్టీఆర్, ఏఎన్నార్, మహానటి సావిత్రి కళావేదిక అధ్యక్షులు ఉంగరాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తాళ్లరేవు ప్రజా సంఘాల భవనంలో అమర గాయకుడు ఘంటసాల శతజయంతి సందర్భంగా ఘంటసాల, మహానటి సావిత్రి జయంతి వేడుకలు నిర్వహించారు. సభలో పలువురు ఘంటసాల వెంకటేశ్వరరావు, సావిత్రి కళా రంగానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టేక్ ముడి ఈశ్వరరావు పుల్లెపు తాతయ్య చారిటబుల్ ట్రస్ట్ అధినేత వెంకటేశ్వరరావు, ఎలిపే నాగేశ్వరరావు, హరిచంద్ర నాటక కళాకారులు సత్యనారాయణ (యానం) గుత్తుల మల్లేశ్వరరావు, వాకపల్లి చిరంజీవి, సుందరపల్లి సత్యనారాయణ, విశ్రాంత గెజిటెడ్ హెచ్ఎం. నాగేశ్వరరావు, తణుకు రాజు, జవహర్, రాజు పాల్గొన్నారు.

పైడాలో ముగిసిన ఆక్వా ప్రదర్శన

ప్రజాశక్తి - తాళ్ళరేవు

తాళ్ళరేవు మండలంలోని పైడా విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఫిషరీస్ విభాగానికి చెందిన విద్యార్థులు ఆక్వాటెరన్ 2.కే.22 పేరుతో రెండురోజులు నిర్వ హించిన కార్యక్రమం బుధవారంతో ముగిసింది. పైడా డిగ్రీ, పాలిటెక్నిక్ ఫిషరీష్ విద్యార్థులు ఆక్వా రైతులకు పలు విషయాలు తెలియచేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి. నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కళాశాలలకు, పాఠశాలలకు చెందిన సుమారు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొని పలు ప్రజెంటేషన్లు చేశారు. దీనిలో భాగంగా పోస్టర్ ప్రజంటేషన్, క్విజ్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో పోటీలలో విజేతలుగా నిలిచారు. భీమవరం డిఎన్ఆర్, కళాశాల, కాకినాడ ఐడియల్ కళాశాల,పి.వి. ఆర్.టి. కళాశాల,డైరీ కళాశాల విద్యార్థులు వివిధ విభాగాలలో మొదటి,ద్వితీయ స్థానాలు సాధించారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభలో ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రమణీశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు ఏర్పాటు చేసిన వంటకాల ప్రదర్శనను తిలకించి, వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, సెక్రటరీ శ్రీరామ్, జాయింట్ సెక్రటరీ నిత్య శ్రీరామ్, డీన్ డాక్టర్ వీరభద్ర రావు, డీడీ రవీంద్రారెడ్డి, ఆక్వా టెరన్ 2 కె 22 కన్వీనర్, ఫిషరీస్ హెచ్ ఓ డి. సతీష్ అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్వహించే అద్దె భవనం, బయట ఏర్పాటు చేసి ఫ్లెక్సీ

12 నుంచి కొత్త కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మాజేటి నగర్ లేఅవుట్ కాలనీలో మార్చుచేసిన అద్దె భవనంలో ఈ నెల 12వ తేదీ నుండి రిజిస్ట్రేషన్‌లు జరుగుతాయని కక్షిదారులు గమనించాలని సామర్లకోట సబ్ రిజిస్ట్రార్ లక్ష్మి చెప్పారు. బుధవారం సాయంత్రం ఆమె మాట్లాడుతూ ఎస్‌బిఐ ద్వారా భవనాన్ని సీజ్ చేస్తామని నోటీసులు ఇవ్వడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారు పరిశీలన చేసిన అనం తరం సామర్లకోట ఎడిబి రోడ్డులో మాజేటి నగర్ అద్దె భవనం తీసుకున్నట్లు చెప్పారు. అద్దె నెలకు సుమారు రూ.16వేలు ఉంటుందన్నారు. ఈ మేరకు కార్యాలయం మార్పుపై కక్షిదారులకు అవగాహన కల్పిస్తు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం రాజా చిన్నారావు ఫంక్షన్ హాలు భవనంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఉంది. రెండు రోజులుగా కార్యాలయం తరలింపు పనులు ప్రారంభించారు. శుక్రవారం నుండి పూర్తిగా కార్యకలాపాలు నిలుపుదల చేసి సోమవారం నుండి రిజిస్ట్రేషన్‌లు మార్పుచేసిన భవనంలో నిర్వహించనున్నారు.


స్వాధీనం చేసుకున్న బియ్యం తో అధికారులు

ఇంట్లో రూ.1.24 లక్షల బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం పి.వేమవరం గ్రామంలో బుధవారం రాత్రి కర్రి సుబ్బారావుకు ఇంటిలో 63 బస్తాలలో అక్రమంగా నిల్వ వున్న 31.50 క్వింటాళ్ల బియ్యం, ఎలక్ట్రానిక్ కాటాను విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, సివిల్ సప్లైస్ అధికారులు, రెవెన్యూ అధికారులు కలిసి దాడిచేసి సీజ్ చేశారు. ఇంటి యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. సీజ్ చేయబడిన బియ్యం విలువ రూ.1,24,700 ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తహశీల్దార్, సీఐ, రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు .

వికలాంగులకు దాతల వితరణ

ప్రజాశక్తి - పెదపూడి

మండలంలోని జి.మామిడాడలోని భవిత కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటల పోటీలలో విజేతలకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకటరెడ్డి పతకాలు, బహుమతులు అందజేశారు. కర్రి తాతారెడ్డి రూ.3800ల విలువైన స్పైరల్ బైండింగ్ మిషన్‌ను, తిబిరిశెట్టి వీరభద్ర రావు, హైదరాబాదు వాస్తవ్యులు బొప్పన ఆదిలక్ష్మిలు రూ.8500ల విలువైన బీరువాను, ఐడిఎస్ఎస్ టీచర్, ఫిజియోథెరపిస్ట్ అరుణ సౌజన్య రూ.3500ల విలువైన బోర్డులను బహూకరించారు. పెదపూడి మండలం ఎంఆర్‌సి కంప్యూటర్ ఆపరేటర్ ప్రకాష్ విద్యార్థులకు స్నాక్స్, వాటర్ బాటిల్స్, డ్రింక్ బాటిల్స్, ఏర్పాటు చేశారు. ఎస్ఐ పి.వాసు 80మంది విద్యార్థిని విద్యార్థులకు భోజనాలను ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ గొల్లలమామిడాడ శ్రీ సూర్య సభ్యులు రాజారెడ్డి లయన్స్ క్లబ్ అధ్యక్షులు ద్వారంపూడి వెంకటరెడ్డి ఒకేసారి ఇద్దరు విద్యార్థులకు శిక్షణన్నిచే స్పీచ్ ట్రైనర్ను బహుకరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులను, దాతలను, అతిథులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిపి కె.తులసి శ్రీనివాస్, సర్పంచ్ మున్ని మోహన్ రెడ్డి, జిల్లా సమగ్ర శిక్ష సహిత విద్యా సమన్వయకర్త చామంతి నాగేశ్వరరావు, ఏఎల్ఎస్‌సి హరికష్ణ, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

'పట్టాభి'లో ప్రమాదాలపై ధర్నా

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక వాలుతిమ్మాపురం రహదారిలోని పట్టాభి అగ్రో ఫుడ్స్ పరిశ్రమలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని పరిశ్రమ గేటు ముందు బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా నాయకులు డి.క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీన కంపెనీలో రైస్‌బ్లాక్‌లో జరిగిన ప్రమాదంలో ఒక కార్మికుడి చేతి వేళ్లు కట్ అయ్యాయన్నారు. ఈ కార్మికుడికి పీఎఫ్, ఇఎస్ఐ అమలు కావటం లేదన్నారు. వారం రోజులు సెలవు ఇచ్చి తిరిగి పనిలోకి రావాలని యాజమాన్యం తెలిపిందన్నారు. ఈ కార్మికుడికి ఇఎస్ఐ ఉండి ఉంటే 3 నెలలు సెలవుతోపాటు ఇఎస్ఐ నుండి వేతనం కూడా వచ్చేదన్నారు. ధర్నాలో డి.కృష్ణ, బేదంపూడి పెద బాబు, దేవాబత్తుల రమేష్, పెంకే శ్రీను, కందా శివ, కొమ్ము వరప్రసాద్, కుందేటి జాన్, యోహాన్‌రాజు పాల్గొన్నారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలానికి చెందిన పలువురు యువకులు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వరుపుల రాజా ఆధ్వర్యంలో బుధవారం టిడిపిలో చేరారు. ప్రతిపాడు మండలం పెద్ద శంకర్లపూడి పార్టీ కార్యాలయంలో రాజా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో డొక్కా జోగారావు, గార చిన్ని, బెల్లాన్ని శ్రీను, పన్నపు రాజు, పొట్టూరి సూర్య, వసంత ప్రసాద్, ఎరకుల మల్లేష్, బీర సద్గుణ రావు, కొప్పిశెట్టి రాజశేఖర్, అనసూరి నాగరాజు, వాకాడ కనకరాజు ఉన్నారు.

సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరాళాలు

ప్రజాశక్తి - కాకినాడ

మాజీ సైనికులు, దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన వీర జవానుల కుటుంబాల సంక్షేమం లక్ష్యంగా చేపట్టే కార్యక్రమాలకు ఉద్దేశించిన సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరివిగా విరాళాలు అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా సైనిక సంక్షేమ బోర్డు చైర్పర్సన్ కృతికా శుక్లా ప్రజలకు, వివిధ సంస్థలకు పిలుపునిచ్చారు. బుధవారం భారత సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి-2022ని ప్రారంభించి, తొలి విరాళం అందించారు. ఆన్ లైన్‌లో విరాళాలు అందించేందుకు వీలుగా క్యూఆర్ కోడ్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాజీ సైనికులు, అమరవీరుల కుటుంబాల పరిరక్షణ అందరి బాధ్యత అన్న విషయాన్ని గుర్తుంచుకొని, పతాక దినోత్సవ నిధికి విరాళాలు అందించాలని పిలుపునిచ్చారు. దాతలు నేరుగా జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో సంప్రదించిగానీ లేదా చెక్, డిడి, నగదు, ఆన్‌లైన్ ట్రాన్స్ఫర్ చేయొచ్చని తెలిపారు.

సైనిక సంక్షేమ నిధి అకౌంట్ వివరాలు:

జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జిల్లా పరిషత్ బ్రాంచ్, అకౌంట్ నెంబర్ - 6 2 0 6 4 0 6 0 6 2



క్యూ ఆర్ కోడ్ ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

3, ఐఎఫ్ఎస్‌సి కోడ్ ఎస్‌బిఇన్0020974, ఎంఐసిఆర్ కోడ్ -533002028. ఈ విరాళాలకు ఆదాయపన్ను నుంచి సెక్షన్-80జి అనుగుణంగా మినహాయింపు ఉంటుం దని వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా మాజీ సైనికులు సి.ఆర్.సి. ప్రసాద్, ఎం.పి.రామారావు, సీహెచ్ పవన్ కుమార్ (పవన్ కంప్యూటర్స్, కాకినాడ) విరాళాలకు సంబంధించిన చెక్కులను కలెక్టర్ కృతికా శుక్లాకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి కెప్టెన్ డాక్టర్ పి.సత్య ప్రసాద్, జిల్లాలోని పలువురు మాజీ సైనికులు పాల్గొన్నారు.


వైద్య శిబిరంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

బుద్ధవిహార్‌లో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ ఎస్.అచ్చుతాపురంలో గల అంబేద్కర్ బుద్ధ విహార్‌లో సభ్యులు అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ కోరుకొండ బాబ్జీ ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. శిబిరంలో బుద్ధ విహార్ పరిసర ప్రాంతాల్లో ఉన్నవారు, ఎస్. అచ్చుతాపురం ప్రజలు అధిక సంఖ్యలో హాజరై రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకున్నారు. వీరందరికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో లైఫ్ లైన్ హాస్పిటల్ ఎం.డి. డాక్టర్ భానుమతి, ప్రముఖ న్యూరో సర్జన్ కె. బాబ్జి, చర్మ వ్యాధుల నిపుణులు డాక్టర్ ఎం.పవన్ ప్రసాద్, ప్రముఖ షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ కె.అర్.ఎస్. జవహర్, క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ ఆనంద్, డాక్టర్ ఎం.రాజేష్, డాక్టర్ పి. నరసింహమూర్తి వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో బుద్ధ విహార్ అధ్యక్షులు ఎ.రామేశ్వరరావు, కార్యదర్శి పి. యస్. అర్. ప్రసాద్, కోశాధికారి పి.వి.సత్యనారాయణ, సభ్యులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకంలో గృహనిర్మాణాలను మరింత వేగ వంతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణతో సిద్ధం కావాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ కోరారు. గృహనిర్మాణ ప్రగతిపై బుధవారం అదనపు కమిషనర్ సిహెచ్ నాగనరసింహ రావుతో కలిసి కార్పొరేషన్, హౌసింగ్, విద్యుత్,గ్రామీణ నీటి సరఫరాశాఖల తోపాటు ప్రత్యేక అధికారులతో సమీక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ బిల్లుల చెల్లింపుపై గహనిర్మాణశాఖకు ఆయన సూచనలు ఇచ్చారు. ఇళ్ళు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రతీ ఇంటికి విద్యుత్, మంచినీటి కనెక్షన్‌తోపాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఆయా శాఖల అధికారులు ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఎడిసి సీహెచ్ నాగనరసింహారావు మాట్లాడుతూ కొమరగిరితోపాటు పండూరు, ఏపీ త్రయం లేఅవుట్లలో కూడా గృహ నిర్మాణాలు ప్రారంభించేలా లబ్ధిదారులతో ఒప్పంద పత్రాలు తీసుకోవడంతోపాటు సంబంధిత కాంట్రాక్టర్లతో కూడా చర్చించాలని సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై నిర్దేశించిన లక్ష్యాలు అధిగమించేలా ప్రతీ ఉద్యోగి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, హౌసింగ్ డిఈ గుప్త, టీపీఆర్వో మానే కృష్ణమోహన్, జెఎన్‌ఆర్ కనస్ట్రక్షన్స్ ప్రతినిధి నారాయణ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ఆందోళన

ప్రజాశక్తి - కాకినాడ

సంవత్సర కాలం పైగా ఉన్న ఉద్యోగుల, ఉపాధ్యాయుల బకాయిలు తక్షణం విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం బుధవారం ధర్నా చౌక్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ ధర్నా శిబిరానికి కాకినాడ జిల్లా ఎస్టీయూ అధ్యక్షులు కె.కాశీ విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి మార్తా శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభిస్తూ ఎస్టియు సీనియర్ నాయకులు పి. సుబ్బరాజు మాట్లాడుతూ తక్షణమే ఉద్యోగ ఉపాధ్యాయలకు సంబంధించిన మొండి బకాయి మొత్తం విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం విద్య రంగ వ్యతిరేక చర్యలను ఉపసంహరించుకోకపోతే ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతను చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కాశీ విశ్వనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూర్త శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శెశెట్టి సత్యనారాయణ, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు ఎన్ఎస్ఎస్ వెంకటేశ్వరరావు, పి వి సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షునిగా హరి


ప్రజాశక్తి -రౌతులపూడి

రౌతులపూడి తిరుమల జూనియర్ కళాశాలలో బుధవారం ఎస్ఎఫ్ఐ మండల మహాసభ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పి.వరహాలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు జి.రాము హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని డిమాండ్ చేశారు అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షులుగా ఎం హరి కార్యదర్శిగా ఎన్ కే సాయి ఉపాధ్యక్షులుగా లో వరాజు. శివ. వీరబాబులు ఎన్నికైనట్లు ప్రకటిం చారు. ఈనెల 8వ తేదీన కాకినాడలో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని నూతన కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఐదుగురు క్రాఫ్ట్ టీచర్లకు
మదర్ థెరిస్సా ఫైన్ ఆర్ట్స్ అవార్డులు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న క్రాఫ్ట్ టీచర్లు ఐదుగురికి మదర్ దెరిస్సా ఫైన్ ఆర్ట్స్ అవార్డులు లభించాయి. ఈ మేరకు బుధవారం క్రాఫ్ట్ టీచర్లు ఆర్.స్వర్ణలత, ఆర్.విజయకుమార్‌లు మాట్లాడుతూ మదర్ థెరిస్సా ఫైన్ ఆర్ట్స్ అకాడమీ 15వ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా 2022 సంవత్సరానికి సంబంధించి సామర్లకోట మండల పరిధిలో ఐదుగురు క్రాఫ్ట్ ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు అందించినట్లు చెప్పారు. సామర్లకోట జడ్‌పి బాలిక ఉన్నత పాఠశాల టీచర్ ఆర్.స్వర్ణలత, గవర్నమెంట్ హైస్కూల్ టీచర్ ఆర్ విజయకుమారి, యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ హైస్కూల్ టీచర్ సరస్వతి, మండలంలోని మాధవ పట్నం ఉన్నత పాఠశాల టీచర్ కామేష్, వేట్లపాలెం ఉన్నత పాఠశాల టీచర్ భానులకు ఈ అవార్డులు లభించినట్టు చెప్పారు. వీరు రూపొందించిన క్రాఫ్టాం శాలు రాష్ట్రస్థాయిలో పలువురిని ఆకట్టుకోవడంతో ఈ అవార్డులు లభించినట్టు క్రాఫ్ ఉపాధ్యాయులు తెలిపారు కాగా వీరిని దుశ్శాలువాలు, పూలమాలలు, జ్ఞాపికలతో మదర్ థెరిస్సా ఫైనార్ట్స్ అకాడమీ నిర్వాహకులు సత్కరించారు.


వీల్‌చైర్ అందజేస్తున్న దృశ్యం

ఘనంగా వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి -కాట్రేనికోన

మండల విద్యాశాఖ అధికారి బి. రమణశ్రీ ఆధ్వర్యంలో ఎంపిపిఎస్ చెయ్యేరు హెచ్ఎం బాబ్జి అధ్యక్షతన భవిత సెంటర్‌లో బుధవారం ఘనంగా దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. సర్పంచ్ చెల్లి సురేశ్ పాల్గొని మాట్లాడుతూ వికలాంగులకు చిన్నచూపు చూడకూడదన్నారు. ఎంపిటిసి సభ్యురాలు గుత్తుల సూర్య మహాలక్ష్మి మాట్లాడుతూ పిల్లల్లో మనం అందరం ఆత్మస్థైర్యం నింపాలన్నారు. జెడ్‌పిహెచ్ఎస్ చెయ్యేరు హెచ్ఎం మాట్లాడారు. అనంతరం వికలాంగుల విద్యార్థులకు ఉపకరణాలు అందజేశారు. పిల్లలతో కేక్ కటింగ్ చేయించారు. ఎంఆర్‌సి సిబ్బంది విద్యార్థులకు స్వీట్లు అందజేశారు. జెడ్ పిహెచ్ఎస్ చెయ్యేరు స్కూల్ అసిస్టెంట్స్ బంగారయ్య శర్మ పిల్లలకు భోజనాలు, జివి. కుమార్ బహుమతులు అందజేశారు. సిహెచ్ శివ 15 కుర్చీలు, సిహెచ్ వెంకటేశ్వరరావు స్నాక్స్ అందచేశారు. కార్యక్రమంలో జెడ్‌పిహెచ్ఎస్ చెయ్యేరు ఎస్ఎంసి ఛైర్మన్ మట్టపర్తి మంగలక్ష్మి శ్రీనివాసు, స్థానిక అంగన్‌వాడీ టీచర్ దుర్గాదేవి, ప్రత్యేక ఉపాధ్యాయులు ఎం.స్వర్ణలత, ఎం.తులసి పాల్గొన్నారు.

లింగ వివక్షను రూపుమాపాలి

ప్రజాశక్తి-ఆలమూరు

లింగ వివక్షతను రూపుమాపాలని, సమ సమాజ స్థాపనకు అందరూ పాటుపడాలని ఎంపిడిఒ కె.జాన్‌లింకన్ తదితరులు పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద లింగ వివక్షకు వ్యతిరేకంగా ఎంపిడిఒ అధ్యక్షతన వైఎస్ఆర్ క్రాంతి పదం ఆధ్వర్యంలో ఇంచార్జ్ ఎపిఎం ధనరాజు బుధవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్, సిసిలు భీమరాజు, సుబ్బారావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


వెంకటేష్ దంపతులను సత్కరిస్తున్న డాక్టర్ నాగార్జున, సిబ్బంది

పిహెచ్‌సి ఉద్యోగికి సత్కారం

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం పిహెచ్‌సిలో సుమారు 19 ఏళ్ల పాటు హెల్త్ అసిస్టెంట్‌గా పనిచేసి డిప్యూటేషన్‌పై కొత్తపేట మండలం వానపల్లి పిహెచ్‌సికి పి.వెంకటేష్ బదిలీ అయ్యారు. బుధవారం పిహెచ్‌సిలో వెంకటేష్ దంపతులను ఘనంగా సత్కరించారు. పలువురు మాట్లాడుతూ వెంకటేష్ సేవలు అభి నంద నీమ యమని అన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎల్.నాగార్జున, సిహెచ్ఓ ఎం.విజయలక్ష్మి సూపర్ వైజర్, ఐ. చిట్టిబాబు, పిహెచ్‌సి సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

12వ రోజుకు చిర్ల పాదయాత్ర

ప్రజాశక్తి - ఆలమూరు

కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి తలపెట్టిన పాదయాత్ర బుధవారం 12వ రోజుకు చేరుకుంది. సుమారు 400 కి.మీ మేర తిరుమల నుంచి శ్రీశైలం వరకు ఈ పాదయాత్రకు చేస్తున్నారు. చెముడులంక నుంచి పలువురు వైసిపి సీనియర్ నేతలు పాదయాత్ర చేస్తున్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డిని కలిసి సంఘీభావం తెలిపి సత్కరించారు.కార్యక్రమంలో ఆలమూరు మండల వైసిపి కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, మండల కాపు సంఘ అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావు, నాయకులు పెంటపాటి వెంకన్న, నల్లి రాజు, పడమటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

9న కొత్తూరులో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - ఆలమూరు


మురళీకృష్ణ సంస్థల సౌజన్యంతో ఈ నెల 9న కొత్తూరు సెంటర్ వద్ద గల ఎస్‌జెఆర్ ఫంక్షన్ హాల్ నందు అమలాపురం కిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. బుధవారం ఆ సంస్థ అధినేత, దాత వంటిపల్లి పాపారావు విలేకరులు వివరాలు వెల్లడించారు. డిసెంబర్ 9న తన కుమారుడు వంటిపల్లి మురళీకృష్ణ పుట్టినరోజుని, ఈ సందర్భంగా పేదల కోసం వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిబిరంలో వైద్య సేవలు అందిస్తారన్నారు. పరిసర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.


ఆర్థిక సాయం అందిస్తున్న యూనియన్ సభ్యులు తదితరులు

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మామిడికుదురు

నవ దుర్గా ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ సభ్యుడు మామిడికుదురు కు చెందిన కంచి శ్రీనివాసరావు ఆకస్మిక మృతి చెందారు. యూనియన్ తరపున ఆయన కుటుంబ సభ్యులకు బుధవారం రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు మెడబక రామారావు, ప్రధాన కార్యదర్శి బి.జనార్ధనరావు, మామిడిశెట్టి సత్యనారాయణ, పి.వెంకటేశ్వరరావు, పి.వెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.


తాపేశ్వరం రోడ్డులో నిలిచిపోయిన వాహనాలు

రోడ్డు పనులతో ట్రాఫిక్‌కు అంతరాయం

ప్రజాశక్తి-మండపేట

మండపేట-ద్వారపూడి రోడ్డు పనులు జరుగుతున్న నేపథ్యంలో తాపేశ్వరం వద్ద తరచూ ట్రాఫిక్ కు తరచు అంతరాయం కలుగుతుండడంతో విద్యార్థులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగస్తులు, విద్యార్థులు, ద్విచక్ర వాహనదారులు, ఆటోలతో ఈ రోడ్డు కిక్కిరిసిపోతోంది. అయితే ఆర్‌టిసి బస్సులు, భారీ వాహనాల రాకపోకలను ఈ రోడ్డులో నిలిపివేసినప్పటికీ కొన్ని భారీ వాహనాలు ఈ రోడ్డులో వస్తుండడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుంది. అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానికులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అంతరాయం లేకుండా చర్యలు

ఈ విషయంపై రోడ్డు భవనాల శాఖ జెఇ సూర్యనారాయణరావును వివరణ కోరగా ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చర్యలు చేపడతామన్నారు.

నేరాలు ఘోరాలు


మూలపేటలో గుర్తుతెలియని మృతదేహం

ప్రజాశక్తి- యు. కొత్తపల్లి

మూలపేట బొమ్మల ఫ్యాక్టరీ సమీపంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు కొత్తపల్లి ఎస్ఐ రామలింగేశ్వరరావు బుధవారం తెలిపారు. కొత్త మూలపేట బొమ్మలు పరిశ్రమ ఉన్న బీచ్ రోడ్డు పక్కన ఉన్న తుప్పల్లో దుర్వాసన వస్తోందని స్థానికులు తెలపడంతో ఆ ప్రదేశానికి చేరుకుని పరి శీలించగా గుర్తుతెలియని మృతదేహం గుర్తించినట్లు తెలిపారు. అయితే అతని శరీర భాగం చెయ్యి విడిగా ఉన్నట్లు తెలిపారు. మతుడు లుంగీ తో ఉండగా. వేరుగా ఉన్న చెయ్యికి ఉంగరం ఉన్నట్లు తెలిపారు. మూడు రోజుల క్రితమే మతదేహం ఇక్కడ ఉండవచ్చని తెలిపారు. ప్రమాదవశాత్తూ మృతి చెందాడా లేక ఇతర సంఘటన ఏమైనా చోటుచేసుకుందా అనే కోణంలో కొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అరుణ్‌కుమార్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి - గండేపల్లి


అరుణ్‌కుమార్

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈ.సి.ఇ. విభాగంలో ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న జి.ఏ.అరుణ్. కుమార్, పాండిచ్చేరి యూని వర్సిటీ నుంచి, డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (డాక్టరేట్) పొందినట్లు ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేశారు. డాక్టర్ జ్ఞానయో ఫ్లోరెన్స్ సుధ నేతృత్వంలో అరుణ్‌కుమార్ సమర్పించిన "లో పవర్ వి.ఎల్.ఎస్.ఐ. ఆర్కిటెక్చర్ ఆఫ్ ఫ్లోటింగ్ పాయింట్ అరథమెటిక్ యూనిట్ యూజింగ్ క్యు సి.ఏ' శీర్షికపై థీసిస్ సమర్పించినందుకు గాను డాక్టరేట్ పొందరాని తెలిపారు. అరుణ కుమార్‌కు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్, పిన్సిపాల్. ఎం.శ్రీనివాసరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డోలా సంజయ్ సుబ్రహ్మణ్యం అభినందనలు తెలిపారు.